# ★ ప్రజా సేవకుడు ★

రచన: శుక్రుడు

అది కారుచీకటి. కన్ను పొడుచుకున్నా కాన రాని చీకటి. నల్లటి తెరలాగ ప్రపంచాన్నే కప్పేసింది! కంచు కాగడా పెట్టి వెతికినా యేమీ కనిపించటంలా। చూచుటకే భయంకరంగా ఉంది ఎంత ధైర్యవంతుడికైనా గుండెలు అవిసి పోతాయి.

కాని ఆచీకటిలో సన్నని వెలుగు మిణుకు మిణుకు మంటోంది. బూడిదలోని చిన్న నిప్పు రవ్వలాగా! చీకటి గుహలోని సన్నని వెలుతురు వలె.

అప్పుడే ఠాణాలోని బంట్రోతు చేతిలోని ఇనపముక్క రంగ్ రంగ్‌న పన్నెండు కొట్టింది. బరువుగా మెల్లగా కాళ్లీడ్చుకొంటూ పోయే బాట సారి లాగ.

కాని అధ్వనిలో ఒకభావం స్ఫురిస్తోంది, ఏదో రాబోయే ప్రమాదాన్ని సూచిస్తోంది. హారా హుంషార్ అని హెచ్చరిక వినిపిస్తోంది. ఏదో ఒక భయంకర ధ్వనిమాత్రం చెవులలో రింగుమని మ్రోగుతోంది

దూరంగా సెంట్రీకాస్తున్న వెంకటస్వామి గుండె గుభిల్లుమన్నది "జాగ్రత్త ఒళ్లు దగ్గర పెట్టుకో"మని ఎవరో హెచ్చరిస్తున్నట్లని పించింది. గుండెలు మాత్రం గడియారంలా వేగంగా కొట్టుకోంటోంది. ఏదో తెలియని భయం వహించింది.

ఆరోజున జరిగిన ఘటనలన్నీ అతని కళ్ళ ముందు ప్రత్యక్షమైనాయి, సినిమా రీలులాగా, పాఠకుని పుస్తకంలోని పేజీలలాగా!

ఆరోజుదయం సబ్ ఇనస్పెక్టరు తిట్టినతిట్లన్నీ ఇంకా అతని చెవులలో మారుమ్రోగుతూనే ఉన్నాయి "ఈరాత్రికి ఒక్క కమ్యూనిస్టునన్నా పట్టుకురాక పోతే ఉద్యోగం ఊడుతుందన్న" బెదరింపు ఇంకా వినపడుతూనే ఉన్నది.

ఆనల్లటి ఆకారం కోడెజుట్టు, ముందుకు పొడుచుకువచ్చే ఫుట్‌బాల్ బ్లాడర్ ఉబ్బినబొజ్జ అతనిముందు ప్రత్యక్షమైనాయి అతనికళ్లు ఎందుకో తనపైన పగబట్టినట్లున్నాయి. అతని కోర మీసాలు తనను ఎక్కిరిస్తున్నవి. అతని బూట్లు టకటకలు అధికారంతో గర్జిస్తున్నాయి

పాపం—సిగ్గుతో అతనితల క్రుంగిపోయింది అంతమంది తనను తిట్టిన తిట్లకు ఇంకొకడైతే ఎందులోనన్నా పడి చచ్చేవాడు

అతనిలో గడ్డకట్టుకుపోయిన ఆత్మాభిమానం ఒక్కసారిగా వెల్లువికింది, తనకు తెలియకుండా రెండు కన్నీటిచుక్కలు టప్‌టప్ మని బరువుగా జారిపోయాయి.

కాని ఏంచేసేటట్టు? ఉద్యోగం వదిలేద్దామా అనుకున్నాడు. భార్యా బిడ్డలు అతని కళ్ళముందు మెసులాడారు. 'వదిలేస్తే వాళ్ళని పోషించేదెట్లా' అన్న సమస్య ఉదయించింది. తాను రోజులతరబడీ ఉన్న వస్తువు జ్ఞాపకానికి రాసాగాయి ఎన్ని చోట్లని తిరిగాడు ఎంతమందినని ఆశ్రయించాడు కాని—ఫలితం మాత్రము—?

చివరకు పత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంటు కనిపించింది పోలీసు ఉద్యోగానికి దరఖాస్తులు పెట్టుకోమని ఒకవైపున అది నీచాతినీచమైనదని తనలోఎవరో చెప్తున్నారు మరి వేరేగత్యంతరం కనిపించలా—ఏం చేస్తాడు? లొంగిపోయాడు. మరి గాలిమేసి బ్రతకటమేమో తనకు చేతకాదయ్యె?

ఐనా ఇది విదేశీప్రభుత్వం కాదుగా! అచ్చం పడహారణాల దేశాయి ప్రభుత్వమే నయ్యె। అందులో ఎన్నో త్యాగాలుచేసిన కాంగ్రెసు ప్రభుత్వమేనయ్యె, "ఇకనుంచీ పోలీసులుకూడా ప్రజా సేవకులు" అన్న దేశాయి నాయకుడి మాటలు ప్రక్క పేజీలోనే తాటికాయంత అక్షరాలతో ప్రత్యక్షమైనాయి.

ఐతే ఇకనుంచీ పోలీసులుకూడా ప్రజాసేవకులుగా పరిగణించ బడతారన్నమాట! తనకూ గౌరవం హెచ్చుతుంది అని తృప్తిపడింది అతని అంతరాత్మ.

కాని, ఉద్యోగంలో చేరబోయేముందు డాక్టరు పరీక్షలోమాత్రం మామూలు ముట్టచెప్పకతప్పలా! "ఇంకా లంచగొండి తనం పోలేదేమని ప్రశ్నించారు ఎవరో తనలో.

'క్రమేపి పోతుందిలే ఒక్కసారే పోతుందా! వరసనే అన్నీ అవే జరుగుతాయి" అని సమాధానం చెప్పుకున్నాడు తనలో తాను.

కాని ఆ! చెయ్యటానికి ఎక్కడా అంతూ దరీ కనుపించలా? కాలంమాత్రం తిరిగి పోతోంది.

ఫాక్టరీలోని చక్రంలాగ!

అతనిభుజాన వ్రేలాడే తుపాకి "ఏడ్చావు లేవోయ్? ఇక కట్టిపెట్టు నీ ఆలోచనలు" అని అపహాసించింది.

హఠాత్తుగా అతని ఆలోచనలకు బ్రేకుపడింది ఏదో ఒకఆకారం కదులుతున్నది తనవైపుకే వస్తున్నది

అతనిగుండె దడదడ లాడింది. నిజంగా కమ్యూనిస్టే! లేకపోతే ఈ అర్ధరాత్రప్పుడు ఎల్లా రొస్తారు?"

చేతులు వణకసాగాయి. కుడిచెయ్యి అప్రయత్నంగానే ట్రిగ్గరుమీదికి పోయింది. ధన్—ధన్—ధన్—

మూడురౌండ్లు కాల్చాడు.

ఇక సంతోషానికి మేరలేదు "అబ్బ? ఎన్నాళ్ళకు? భలే ఛాన్సు—తనతోటివాళ్ళ ఆశ్చర్య పడతారు కాబోలు!" రేపు తనను పైఅధికార్లు పొగడ్తారు—ఇంకే! తాను పైపదవిలోకి వెళ్ళవచ్చు! ఈ ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు ఒక్క నిముషంసేపు.

మెల్లగా ఆప్రదేశానికి పోయి లైట్ వేసి చూసాడు అది గడ్డిబొమ్మ.

పాపం!—గుండె నీరయిపోయింది. నిలువునా కూలిపోయాడు ఇంతలో ఠాణాలో రంగ్ రంగ్ నాలుగు కొట్టారు.

మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ బయలు దేరాడు. "జాగ్రత్త. ఒక్క కమ్యూనిష్టునన్నా పట్టుకురాకపోతే డిస్మిస్ చేస్తా" నన్న ఇన్స్పెక్టరు మాటలు గుర్తుకొచ్చాయి..'


# స ర స ం

సచిత్ర సర్వాంగ మాస పత్రిక

—:o.—

ఎడిటర్

'మహేశ్వర్'

సాలు చందా: రూ 4-8-0

విడిప్రతి: రూ 0-6-0

సినీమా పరిశ్రమ, సెక్సు పరిశ్రమ, వేశ్యల అనుభవాలు, ప్రశ్నలు, జవాబులు, సజెల్సు, హాస్యం, పరిహాసం మొదలగు విషయాలు సరసంగా సచిత్రంగా వెలువరిస్తాం. మూడు రంగుల ముఖచిత్రంలో ముద్దుగుమ్మల ముఖారవిందాలు ఒక తళుకు.

ప్రారంభ సంచిక వెల రూ 1-0-0

చందాదారులకు ఈ సంచిక ఉచితం. ఏజెంట్లు త్వరపడి తమకాపీలు రిజర్వు చేసుకోండి. ఒస్తోంది త్వరలో—

వివరాలు

"సరసం" ఆఫీసు

26, అబుల్ కరీం వీధి,

ట్రిప్లికేన్, మద్రాసు 5.